తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
31 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 135
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper :
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna







కొడగాని రాజేష్ ఖన్నా



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
31 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 135
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## దేశానికి రోల్‌మోడల్‌గా
# బీసీ కులగణన




- కులగణన హామీని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్
- సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం
- భవిష్యత్ జగనగణనకు ప్రామాణికంగా సర్వే
- గాంధీభవన్‌లో పార్టీ సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్
ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామీని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి

-మిగతా 3 లో

## ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

- డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,
ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి సందర్భంగా తీపికబురు చెప్పింది. డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జూలై ఒకటో తేదీ నుంచి వర్తించనున్నది. డిసెంబర్ ఒకటిన చెల్లించే నవంబర్ జీతంతో కలిపిన పెరిగిన డీఏ ప్రభుత్వం చెల్లించనున్నది. 2022 జులై ఒకటి నుంచి ఈ నెల వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నది. సీపీఎస్

-మిగతా 3 లో



పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు దీపావళి శుభాకాంక్షలు....

## సెలవు...

నేడు దీపావళి సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున శుక్రవారం పత్రికా వెలువడదు..
పునర్దర్శనం శనివారం...

## కుర్చీకాపాడుకునేందుకే
# రేవంత్ రెడ్డి తంటాలు



- మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత
- ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం
- మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం ఇవ్వాలి
- రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద సీట్లు ఖాయం
- కేసులతో బెదిరింపులకు దిగితే భయపడేది లేదు
- మాజీమంత్రిహరీష్ రావు విమర్శలు

హైదరాబాద్
మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట

-మిగతా 3 లో



## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ది ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు

-మిగతా 3 లో




## అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

- 25లక్షల దీపాల వెలగింపుతో గిన్నిస్ రికార్డు
- అయోధ్య రామాలయ ప్రతిష్ట తరవాత తొలి ఉత్సవం
- దీపహారతితో ధగధగలాడిన సరయూ తీరం
- దోపోత్సవాన్ని ప్రారంభించిన సిఎం యోగి

తరంగాలు అయోధ్య,
రామప్రతిష్ట తరవాత వచ్చిన దీపావళి వెలుగులతో అయోధ్య ధగధగలాడింది. సరయూ తీరం పులకించింది. భక్తజనం పరశించింది. దీపోత్సవంతో అయోధ్య వెలుగులు విరజిమ్మింది. దీపావళి సందర్భంగా అయోధ్యలోని సరయూ నది తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల ప్రమిదలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. రామమందిరం ప్రారంభమైన తర్వాత తొలిసారి వేడుకలు కావడంతో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గిన్నిస్ రికార్డుల్లోకెక్కేలా ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందుకు సంబంధించి 55 ఘాట్‌లలో ఏర్పాటు చేసిన ప్రమిదలను ప్రత్యేక డ్రోన్లతో

-మిగతా 3 లో




## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా
ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి

న్యూయార్క్
అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమేఉండడంతో పోటాపోటీ ప్రచారం సాగుతోంది. అటు డొనాల్డ్ ట్రంప్ , ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీయుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో

-మిగతా 3 లో



## కలకలం రేపుతున్న బాంబుల బెదిరింపు

నగరంలోని హెూటళ్లకు మరోసారి బెదిరింపు కాల్స్
డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు

తిరుపతి,
ఆధ్యాత్మిక నగరి తిరుపతిలో వరుస బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. స్థానికులతోపాటు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఆందోళనకు గుర్తిచేస్తున్నాయి. నగరంలోని హెూటళ్లకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. గ్యాస్, వాటర్ పైపులైన్లు,

-మిగతా 3

## కేంద్రం నిధులు దారి మళ్లించిన రేవంత్



- పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం
- రు.1200కోట్లు విడుదల చేస్తే..కేవలం 200 కోట్లు ఖర్చు
- సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్ రావు

తరంగాలు హైదరాబాద్
గ్రామాల అభివృద్ధిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్నారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం

-మిగతా 3 లో

# తెలంగాణ సచివాలయం సెక్యూరిటీలో మార్పు

## ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**తరంగాలు హైదరాబాద్,**

సిఎం రేవంత్ భద్రత విషయంలో మార్పులు చేసిన పోలీస్ శాఖ సచివాలయం విషయంలోనూ మార్పులను చేపట్టింది. తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది. ఇప్పుడు సచివాలయం బందోబస్తు విషయంలోనూ ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు బాధ్యతలను బదిలీ చేసింది. కాగా, గతంలో ఎస్‌పీఎఫ్ పర్యవేక్షణలోనే సచివాలయ బందోబస్తు కొనసాగింది. కానీ కొత్త సచివాలయం నిర్మాణం తర్వాత స్పెషల్ పోలీసులకు బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన నేపథ్యంలో తిరిగి ఎస్పీఎఫ్‌కు సెక్యూరిటీ బందోబస్తు బాధ్యతను అప్పగించారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

## పోలీసుల ఎదుట విచారణకు పాకాల హాజరు




**తరంగాలు హైదరాబాద్**

జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాడి జరిగిన సమయంలో అదృశ్యమైన పాకాల బుధవారం పోలీసుల ఎదుట ప్రత్యక్షం అయ్యారు. అలాగే హైకోర్టులో ముందస్తు బెయిల్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. ఇటీవల రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహిం చారు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు

# దీపావళికి పటాకులు పేల్చొద్దు

## – అరవింద్ కేజ్రీవాల్

**తరంగాలు న్యూఢిల్లీ:**



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి పండుగకి పటాకులు పేల్చవద్దని ఢిల్లీవాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అయితే ఈ పండుగరోజున బాణాసంచా కాల్చితే ఏర్పడే కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు కేవలం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో భాగమే. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటాకులు పేల్చకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయి. ఇది వెలుగుల పండగే కానీ. పటాకుల్ని కాల్చి కాలుష్యాన్ని పెంచే పండగ కాదు. పటాకులు కాల్చడం వల్ల మనకెవరికీ మేలు జరగదు. మన కోసం, మన కుటుంబం కోసం%ౌ% మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచించాలి. ఏ కాలుష్యం వచ్చినా.. మన పిల్లలు బాధపడతారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి జీవితం ముఖ్యమే' అని ఆయన అన్నారు..

# రెండేళ్లుగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో చోరీలు..

## –అరెస్టు చేసిన పోలీసులు..



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో దొంగతనాలకు పాల్పడుతున్న మరి కొంతమందిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. బుధవారం డిఎస్పి రాజశేఖర్ రాజు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని నిర్మాణంలో గల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కంపనీ బిహెచ్ఇఎల్ నందు దొంగతనానికి పాల్పడి పరారీలో ఉన్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన రంజిత్ కుమార్ వర్మ మరియు అభయ్ ప్రతాప్ మౌర్య అను వ్యక్తులను స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి పట్టుబడి చేసి విచారించగా, ఇట్టి వైట్ ఏపీఎస్ ప్లాంట్ కు సంబందించిన మరికొన్ని దొంగతనాలు వెలుగులోకి రావడం జరిగినది ఇదే క్రమంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సంస్థ అయినటువంటి బీహెచ్ఈఎల్ కు చెందిన సబ్ – కాంట్రాక్ట్ కంపనీ అయిన దుర్గ క్రేన్ సర్వీస్ వారు మరి కొన్ని అల్యూమినియం రోల్స్ కూడా దొంగతనానికి గురైనట్లు గుర్తించి దరఖాస్తు ఇవ్వడం జరిగినది. ఇట్టి విషయంలో విచారణ జరపగ గతంలో దొంగతనానికి పాల్పడి అరెస్టు అయిన. షేక్ మునీర్, కంబాల అశోక్, షేక్ మహామ్ముద్, షేక్ యాకూబ్ పాషా లతో పాటుగా ఇర్కిగూడెం గ్రామానికి చెందిన గోపిశెట్టి అజయ్, పసుపులేటి రావు మరియు పుల్లయ్య అను ఇట్టి కేసులో నిందితులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగినది. సదరు వ్యక్తులు బీహెచ్ఈఎల్ యార్డ్ పరిసర ప్రాంతాలలో అన్ లోడ్ చేసినటువంటి స్టోర్ యార్డ్ నందు అల్యూమినియం వస్తువులను దొంగిలించి అట్టి వాటిని హైడ్ర ల ద్వారా తమ యొక్క వాహనలలో లోడ్ చేసుకొని బయట సుమారు ఒక అల్యూమినియం రోల్ విలువ 6.5 లక్షలు ఉండగా దానిని వీరు దొంగిలించి బయట ఒక లక్ష రూపాయల చొప్పున పాత ఇనుము షాప్ వ్యాపారులైన షేక్ శర్ఫుద్దీన్, ఖైరుద్దేన్, ముజీబ్, వహీద్ అలీ అను వారికి అమ్మి సొమ్ము చేసుకోవడం జరిగింది.

# సల్మాన్‌కు మళ్లీ బెదిరింపులు

## రూ.2 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ హెచ్చరిక

**తరంగాలు**ముంబయి

బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే.. సల్మాన్‌ను చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే తరహాలో ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోరు గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే



మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ (ఇటీవల హత్యకు గురైన) కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని అగంతకులు పంపిన సందేశంలో బెదిరించారు. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. 'నేను కావాలని బెదిరింపులకు పాల్పడలేదు. అనుకోకుండా జరిగిపోయింది. క్షమించండి" అని పేర్కొన్నాడు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార?ండ్ పోలీసుల సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కాగా కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోరు గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే.

# వజ్రాల వ్యాపారి సావ్జీ ఇంట్లో పెండ్లికి ప్రధాని మోడీ

**తరంగాలు అహ్మదాబాద్**

గుజరాత్ వజ్రాల వ్యాపారి ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీపావళి సమయంలో తమ వద్ద పని చేసే ఉద్యోగులకు భారీగా కానుకలు ఇచ్చే వజ్రాల వ్యాపారి సావ్జీ ఢోలాకియా కుమారుడు ద్రవ్య ఢోలాకియా వివాహం ఇటీవల జరిగింది. ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని మోడీ వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ద్రవ్య, జాన్వి వివాహ బంధంతో ఒక్కటైన సందర్భంగా ప్రధాని హాజరుకావడం గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాం' అని సావ్జీ ఒక వీడియోను పోస్టు చేశారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా దుధాలా గ్రామంలో 1962 ఏప్రిల్ 12న ఓ రైతు కుటుంబంలో జన్మించిన సావ్జీ ఢోలాకియా చిన్నప్పటి నుంచి చదువు అంతంత మాత్రమే. అందుకే 13 ఏళ్ల వయసులో 4వ



తరగతితోనే చదువు ఆపేశారు. తన మేనమామ దగ్గర వజ్రాల పాలిషింగ్ వర్క్ నేర్చుకున్న ఆయన.. వజ్రాల వ్యాపారం మొదలుపెట్టారు. 1992లో ముంబయిలో శ్రీ హరికష్ణ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వజ్రాల ఎగుమతులను కూడా ప్రారంభించారు. ఆ తర్వాత వెనక్కి చూసుకునే అవసరం రాలేదు. ఏటా సిబ్బంది కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కానుకలు అందిస్తూ ఆయన విశేష ప్రాచుర్యం చూరగొన్న సంగతి తెలిసిందే.

# అంతరిక్షంలోకి తొలి చైనా మహిళా వ్యోమగామి

చైనా తమ దేశం తరపున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షంలోకి పంపింది. ఈ మేరకు చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ (సిఎంఎస్‌ఎ) బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గన్స్ ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్ నుంచి షెంఝూ–19 మిషన్‌లో భాగంగా బుధవారం ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు తరలించినట్లు పేర్కొంది. ఇందుకోసం లాంగ్‌మార్చ్–2ఎఫ్ అనే భారీ రాకెట్‌ను వినియోగించినట్లు తెలిపింది. వ్యోమగాముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హవూజె కూడా ఉన్నారని, దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు



స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారని సిఎంఎస్‌ఎ తెలిపింది. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధానమైందని ప్రకటించింది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారని తెలిపింది. 2030 నాటికి చంద్రుడి పైకి చేపట్టే యాత్ర దిశగా ఈ ప్రయోగం విజయవంతమైందని సిఎంఎస్‌ఎ పేర్కొంది. 'వీరు వివిధ రంగాలకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహిస్తారు. మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి' అని సిఎంఎస్‌ఎ ప్రతినిధి చెప్పారు. ఈ ఏడాది మొత్తం 100 అంతరిక్ష ప్రయోగాలు చేసి నాసాను వెనక్కినెట్టాలని చైనా నిర్ణయించింది. విశ్వాన్ని అన్వేషించి అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదగాలని రెండేళ్లక్రితమే ఆ దేశాధ్యక్షులు జిన్‌పింగ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

తరంగాలు
Tharangalu Daily News Paper

# దేశానికి రోల్‌మోడల్‌గా బీసీ కులగణన

(మొదటి తరువాయి)

పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్దానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు.

# కుర్చీకాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి తంటాలు

(మొదటి తరువాయి)


కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మించిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిద్రండులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్–1 పరీక్ష రాసేవాళు ఏమైపోవాలని అన్నారు.తాను కొడంగల్‌లో ఒడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు. ఏక్ పోలీసింగ్ కోసం పోలీసుల పోరు జరుపుతున్నారని.. రేవంత్ చెప్పిందే వారు అడుగుతున్నారన్నారు.అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండ వేయరని.. అక్కడికి ఎవరినీ వెళ్లనీయరంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## కేంద్రం నిధులు దారి మళ్లించిన రేవంత్

(మొదటి తరువాయి)

నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు.

## కలకలం రేపుతున్న బాంబుల బెదిరింపు



(మొదటి తరువాయి)

మురుగునీటి పైపుల్లో పేలుడు పదార్థాలు ఉంచామంటూ ఎనిమిది హోటళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తాజ్, బ్లిస్, మినర్వా, చక్రి, పాయ్ వైస్రాయ్, రీనెస్ట్, గోల్డెన్ దులీప్ హోటళ్లలో పోలీసులు.. డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు చేశారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఐఎస్ఐ పేరుతో మంగళవారం రాత్రి 9.30 గంటలకు ప్రారంభమైన ఈ మెయిల్స్.. అర్ధరాత్రి వరకు కొనసాగాయి. కాగా, తమిళనాడులో ఐఎస్ఐ ఉగ్రవాది జాఫర్ సాదిక్?కు జైలు శిక్ష పడటంతో ఐఎస్ఐ ఉగ్రవాదుల పేరిట ఈ బెదిరింపులు వస్తున్నాయి. తమిళనాడుతో పాటు తిరుపతిలోని హోటళ్లకు బాంబు మెయిల్స్ రావటం సమస్యగా మారింది. కంగారు పడాల్సిన అవసరం లేదని బెదిరింపు మెయిల్స్ ఎక్కడి నుంచి పంపుతున్నారనే విషయమై దర్యాప్త జరుగుతోందని మొత్తం ఆరు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

(మొదటి తరువాయి)

ఉద్యోగులకు డీఏ బకాయిలు 10శాతం ప్రాన్ ఖాతాకు జమవుతాయి. సీపీఎస్ ఉద్యోగులకు మిగతా 90శాతం 17 వాయిదాల్లో చెల్లించనున్నారు. సీపీఎస్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 వాయిదాల్లో చెల్లించినట్లు ప్రభుత్వ పేర్కొన్నది. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులకు సైతం 17 వాయిదాల్లో చెల్లించనున్నది. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను జనవరి నుంచి 17 వాయిదాల్లో జమ చేయనున్నది. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నారు. 2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేపడతారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

(మొదటి తరువాయి)

ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటి తరువాయి)

పవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటారు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగుతుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీయులు ఓటర్లుగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరిపాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీయులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరులుగా మారి నేరుగా పరిపాలన చేయడానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరింత ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలిశాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశాయి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫ్రైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసుకున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీలకంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు.

## అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

(మొదటి తరువాయి)

గిన్నిస్ ప్రతినిధులు లెక్కించారు. 25 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు.. దాదాపు 28 లక్షల ప్రమిదలను ముందస్తుగానే ఆర్డర్ చేశారు. రామమందిరంతోపాటు పరిసర ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో 30వేల మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఓ ఘాట్ వద్ద 80వేల దీపాలతో స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవు నెయ్యితో లక్షన్నర దీపాలను వెలిగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేసి.. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మయన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియాకు చెందిన కళాకారులతో వేదిక వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఘాట్‌ల వద్ద దాదాపు 5 నుంచి 6వేల మంది అతిథుల కోసం ఏర్పాట్లు చేశారు. లైవ్ కవరేజీ కోసం పెద్ద తెరలు ఏర్పాటు చేశారు. నగరం మొత్తం దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. మొత్తంగా బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది. అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి

# సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

**-మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీనేత లింగంగౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. నవంబర్ 6నుంచి కులగణన సర్వే ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లింగంగౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కులగణన సర్వే గనుక ఈ సర్వేను బీసీ కమిషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా శాస్త్రీయంగా, హేతుబద్ధంగా నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడాలన్నారు. సమగ్ర కులగణనుపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని మీడియా ద్వారా ప్రతి పల్లెకు, ప్రతి గూడెంకు ప్రతి బస్తికి చేరుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించడానికి కమిషన్ ప్రణాళిక రూపొందించాలని వారు కోరారు సమగ్ర కులగనకు తక్షణమే ప్రశ్నావళి ని రూపొందించి మార్గదర్శకాలు విడుదల చేయాలని అదేవిధంగా ఊరురా దండోరా వేయించి సుశిక్షులైన ఉద్యోగులను నియమించి చాలా సూక్ష్మంగా నిశితంగా కులాలను వారి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను లెక్కించాలని ఆయన కోరారు. డిటిఎఫ్ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ కులగణన అనేది బీసీల యొక్క సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ గుండు శ్రీరాములు గౌడ సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు కంచి సత్యనారాయణ, జ్వాలా వేంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం నాయకులు తిరందాసు వేణుగోపాల్, రజక సంఘం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య, బొల్ల రామ నరసయ్య పద్మశాలి సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పందిరి వేణు,యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు చిమట ఎర్రన్న,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ ,మందాది శంకర్,కొత్త వెంకట్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు,నల్లగంతుల నాగభూషణం వేమవరపు భీమరాజు ,నరేందర్ మండలి సావిత్రి ,ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ,కంపసాటి మధుసూదన్ యాదవ్ ,రేపల్లి సత్య ప్రకాష్ నాయుడు ,భూపతి నరేష్ గౌడ్, దోనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన రైతు సంఘం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి అనేక రకాల కొరివిలు పెట్టి సాంకేతిక కారణాలతో 50 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్న ప్రభుత్వం 2 లక్షల పైన గల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని అలాగే రైతు భరోసాను రైతులకు వర్తింపజేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని దళారు వ్యవస్థను అరికట్టాలని రాజయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, జక్క దయాకర్ రెడ్డి, రైతులు గుంటుపల్లి సత్తయ్య, తెడ్డు ఆంజనేయులు, ఎర్ర యాదయ్య, గణేష్, యుద్ధంరెడ్డి, బోదాసు స్వామి, రవికృష్ణ, దొండ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది..

**-బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రమశక్తి అవార్డు గ్రహీత సిలివేరు ప్రభాకర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అలవికాని, ఆచరణ సాధ్యం కానీ ఆరు (6) గ్యారెంటీలతో, 420 హామీలతో రాష్ట్ర రైతన్నలను మాయమాటలతో మోసం చేసి అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి రెండు పంటలకు 15000/- రైతు భరోసా ఇస్తాము అని చెప్పి వానకాలం ధాన్యము మార్కెట్లోకి వచ్చినంక కూడా మీనమేషాలు లెక్కిస్తూ సబ్ కమిటీల పేరు మీద కాలయాపన చేస్తూ రైతుల ఉసురుతీస్తుందని తెలిపారు. డిసెంబర్ 9, 2023 ననే 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి, మాయమాటలు చెప్పి నేటికీ రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మాయమాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపించిన పాపానికి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు అయిందని రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఇవాళ తెలంగాణ రైతాంగం ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే లాటీలు, కేసులు, జైల్లతో సమాధానం చెప్పాలని చూస్తే తెలంగాణ రైతన్నలకు లాటీలు, తూటాలు, అక్రమ కేసులు, జైలు కొత్త కాదని రైతుల హామీలు అమలు అయ్యేదాకా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని, రైతుల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకోకముందే రాష్ట్ర ప్రభుత్వం భేషరత్తుగా దీపావళి పండుగలోపు రైతు భరోసా ఇచ్చి 2 లక్షల పైనున్న రుణాలను మాఫీ చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిరనగర్ కాలనీకి చెందిన రాళ్ళబండి సత్తయ్య తల్లి అండమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. బుధవారం రోజు వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు కట్టేకోల హన్మంతు,రంగ స్వామి,దిగోజు శ్రీనివాస చారి,ఉగ్గె నరేష్,మజీద్, కొంగరి విద్యాసాగర్,తొండల అనిల్,దిగోజు సురేంద్రచారి, ఎలిమినేటి పుల్లయ్య, పోలేపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా పెంట బాలరాజు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పెంట బాలరాజు నేతను రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ నియమించినట్లు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గతంలో ఇదే తెలంగాణ చేనేత ఐక్య వేదికలో గత కార్యవర్గంలో రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కొనసాగుతూ పద్మశాలి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పలు సమస్యల పరిష్కారానికి సహకరించిన నేను నేటి నుండి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆదేశాల మేరకు కమిటీ నిర్ణయం మేరకు ఎక్కడ ఎప్పుడైనా తెలంగాణ చేనేత ఐక్యవేదిక నిర్వహించే సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటానని , పద్మశాలి జాతి చేనేత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతానని నాపై పూర్తి నమ్మకంతో నాకు అప్ప చెప్పిన బాధ్యతను నిర్వీర్యం కాకుండా నా వంతు బాధ్యతలతో పాటు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులంలో చాలామంది నిరుద్యోగ యువతి యువకులు ఉన్నారని వారికి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నిస్తాను.నా యొక్క నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులందరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన విట్రోస్ గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్ అండ్ బాంక్వెట్ హాల్స్ హెూటల్ ను ప్రారంబించిన

**-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణము హౌసింగ్ బోర్డు విఘ్నేశ్వర ఎస్టేట్ నందు నూతన విట్రోస్ గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్ అండ్ బాంక్వెట్ హాల్స్ హెూటల్ ను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిదిగా హాజరై ప్రారంబించారు. ఈసందర్బంగా వినియోగదారులకు మెరుగైన సేవలు మంచి నాణ్యత కలిగిన ఫుడ్ ను అందించాలని తెలిపారు. అలాగే నూతన విట్రోస్ హెూటల్ దిన,దిన అభివృద్ధి చెంది మంచి లాభాలు గడించాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఏం.సి కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు తిప్పన విజయసింహ రెడ్డి, జూలకంటి రంగా రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ జెడ్పీ ఛైర్మన్ సీడీ రవికుమార్, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పీ కొ ఆప్షన్ మెంబర్ మోషీన్ అలీ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ వీరకోటి రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, అడ్వకేట్ ధీరావత్ రవి నాయక్, ప్రకాష్ నాయక్, మాలావత్ రవి నాయక్, జానకి రెడ్డి, కౌన్సిలర్ రవి నాయక్, మహేష్ గౌడ్, గౌతం రెడ్డి, హెూటల్ యజమాని రాకేశ్ తదితరులు ఉన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇమ్మానియేల్ రాజ్



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**

స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రానికి చెందిన సింగపురం విజయ్ కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా కుమారుడు,యువ నాయకులు ఇమ్మానియేల్ రాజు పాల్గొన్నారు. స్టేషన్ఘన్పూర్ లోని ఐ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ లో వరుడు నిరీక్షణ్ రాజ్, వధువు ఉమదేవీలను ఆశీర్వదించారు.ఆయన వెంట మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్ ,నాగయ్య ,బాలరాజు , చేవూరి రాజశేఖర్ ,మణి ,గణేష్, ప్రతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహన కార్యక్రమం

**-ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్**





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగినటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహనా మరియు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ హాజరై సర్వేలోచేయవలసిన సామజిక,ఆర్ధిక, విద్య,ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే గురించి మాట్లాడి పలు అంశాలను నివృత్తి చేసారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాధ రావు, డి.జితేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కేదార్ఈశ్వర్, భాస్కర్,వినోద్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు మరియు క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కమిటీ ఎన్నిక



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

సిపిఎం వలిగొండ ఎనిమిదవ మండల మహాసభ మండల కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ లో అక్టోబర్ 29 న జరిగింది. 21 మంది సభ్యులతో నూతన మండల కమిటీనిఎన్నుకోవడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల కార్యదర్శిగా సిర్పంగి స్వామి తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, అదేవిదంగా 7 మందిని మండల కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల కార్యదర్శివర్గ సభ్యులుగా సిర్పంగి స్వామి,మద్దెల రాజయ్య, తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డిలు ఎన్నికవ్వగా, మండల కమిటీ సభ్యులుగా కల్యాణి రామచంద్రర్, గణపతి రెడ్డి,గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య, కలుకూరి ముత్యాలు,బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య,సిర్పంగి నిర్మల,భూమి మాదవి,బూడిద మణెమ్మ లు ఎన్నికయారు. మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీని విస్తరించేందుకు కృషి చేస్తా,సిర్పంగి స్వామి నూతన మండల కార్యదర్శిగా రెండవసారి ఎన్నికైన సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 37గ్రామ పంచాయతీల్లో సిపిఎం పార్టీని విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తానని మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం చెర్క జగన్నాథం, వేముల మహేందర్ లతో పాటు మండల వ్యాప్తంగా పార్టీలో పనిచేసి అమరులైన అనేకమంది అమర వీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతనని తెలిపారు 2004 విద్యార్థి ఉద్యమం నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నానని భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలతో నిరంతరం ప్రజల్లో ఉంటామని ఏకగ్రీవంగా మండల కార్యదర్శిగా ఎన్నిక చేసిన పార్టీ మండల కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. బునాది గాని కాలువను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి బసాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని త్రిబుల్ ఆర్ గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు ప్రభుత్వం బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ముదురెట్ల పరిహారాన్ని చెల్లించాలని వలిగొండ, వేములకొండ, వేలువర్తి, వర్కట్పల్లి,గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రెడ్ల రేపాక పులిగిల్ల ఆరూరు గ్రామాల్లో పల్లె దావఖానాలకు నూతన భవనాలను నిర్మించాలని, వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గేజిట్ హెూదా కల్పించాలని వలిగొండ పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలను వెంటనే వలిగొండ మార్చాలని పలు తీర్మానాలను మహాసభలో ప్రకటించారు.

# బీఆర్ ఎస్ పోరాటానికి తలొగ్గిన కాంగ్రెస్

**-ఇది బీఆర్ ఎస్ విజయం**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారం పడకుండా ప్రభుత్వం పైన పోరాటం చేయటం లో ప్రధాన ప్రతిపక్షంగా విజయం సాధించమన్నారు. గత పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని గత ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతి పాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని కేటీఆర్ ఈ ఆర్ సి ని ఒప్పించ గలిగారన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి. ఇది తెలంగాణ ప్రజల విజయం. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా కేటీఆర్తో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు రాష్ట్ర ఈ ఆర్ సి ని కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరారని, ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు తమ వాదనను గట్టిగా వినిపించడం వల్ల ప్రభుత్వం తమ ప్రతిపాదనను విరమించుకోవడం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ బుద్ధి తెచ్చుకొని ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు లేని యడల తెలంగాణ ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పోరాటాలకు సిద్ధమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పట్టణశాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల కార్యదర్శి అబ్బ సాయిలు, కొరటికల్ మాజీ సర్పంచ్ కోలసత్తయ్య గౌడ్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మండల ఉపాధ్యక్షులు గొడ్డేటి శ్రీనివాస్ యాదవ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, మేడి వెంకన్న, దంతూరి యాదగిరి గౌడ్, లోడి ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 1 నుండి 9వరకు అమరవీరుల వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించండి

**-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**

**తరంగాలు/ నల్లగొండ ఆర్సీ**

అమరవీరుల వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, అంబటి చిరంజీవి లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో మెరికలాంటి పోరాట యోధులు చంపివేయబడ్డారని, అలాగే ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్రపుల్లారెడ్డి కూడా నవంబర్ 9న నేలకొరిగారని. వారిని స్మరించుకుంటూ నవంబరు 1 నుండి 8 వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుతున్నామని అన్నారు. ఈ అమరవీరుల వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ప్రతి వాడ వాడన, గ్రామాల్లో నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ ఈ దోపిడీ వ్యవస్థ రద్దు కావాలని సమ సమాజం కోసం నిర్మాణం కావాలని ఉద్యమించి ఎంతోమంది అమరులయ్యారు అని అన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో అమరత్వం పొందిన వారిలో ప్రధానంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎక్కువమంది ఉన్నారు అని అన్నారు. ఈ సమాజంలో జరుగుతున్న అసమానతలు దోపిడీకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. వారు చూపిన బాటలో దోపిడీ పీడన అణిచివేతకు లేని, అసమానతలు లేని సమాజం కోసం ఈ ప్రాంతంలో ఎంతో మంది ఉద్యమించి అమరులయారని అన్నారు. వారి ఆశయాల ఎర్రజెండా సమునతగా ఎత్తిపటి ఈ వ్యవస్థ మార్పుకై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తూ అమరుల స్ఫూర్తి తో ఉద్యమిస్తామని తెలియజేశారు. నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# నిండు గర్భిణీ సుఖ ప్రసవం

**-పురుడుపోసిన108 సిబ్బంది ఈఎంటి షహబాజ్**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**

పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణీకి 108 ఈఎంటీ షహబాజ్ పురుడుపోశాడు. కోటపల్లి మండల మల్లంపేట్ గ్రామానికి చెందిన బండి శారద బుధవారం రోజున పురిటినొప్పులతో బాధపడుతుండగా కుటుంబసభ్యుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఈఎంటీ షహబాజ్, పైలట్ ఫరీద్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే పురిటినొప్పులు అధికం కావడంతో అధికారుల సూచనల మేరకు ఈఎంటీ షహబాజ్ గర్భిణీకి ఇంట్లోనే పురుడుపోయగా, ఆడబిడ్డ జన్మించింది. తల్లీ బిడ్డ ఇరువురు క్షేమం కాగా మెరుగైన వైద్యం కోసం కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలోనూ అనేక అత్యవసర సమయాల్లో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీల పట్ల చాకచక్యంగా వ్యవహరించి సాధారణ ప్రసవాలు చేసి ఈఎంటీ షహబాజ్ వారి ప్రాణాలను కాపాడగా, నేడు మరోమారు అతడిని పైలట్ ఫరీద్ ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్ మరియు మంచిర్యాల కార్యనిర్వహన అధికారి సంపత్ అభినందించారు.

# నవంబర్ 3న బీసీ గర్జన ను విజయవంతం చేయాలి..

**-బీసీ జేఏసీ**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ లో జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట కు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ లో జెఏసి నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దాసర జయరాజు తిరుమలగిరి అశోక్ బీసీ నాయకులతో సన్నాహక సమావేశం వివిధ బీసీ సంఘాల నేతలతో మరియు బిసి రాజకీయ నేతల తో నిర్వహించారు మరియు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీయడం జరిగింది అట్టి కార్యక్రమంలో బీసీ నాయకులు మాట్లాడుతూ నవంబర్ 3న జరిగే బీసీ గర్జనకు బీసీ సంఘాల నాయకులు బీసీ రాజకీయ నాయకులకు మీ పరిధిలోని బీసీ బంధువులందరికీ ఆరోజు సద్ది కట్టుకొని వచ్చి రాజకీయ మీటింగ్లకు ఈ సభ ఒక కొలమానంగా ఉండాలని మీటింగ్ జయప్రదం చేయవలసిందిగాప్రతి ఒక్కరూ మీ వెంట మీ కుటుంబ సభ్యులందరినీ బీసీ బంధువులను వెంట తీసుకురావాల్సిందిగా ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్, తదితరులు హాజరై బీసీల వాటా ఎంత రావాలో తెలియజేస్తారు ఇవ్వాళ ఎంత అనుభవిస్తున్నారో కూడా తెలియజేస్తారు అదేవిధంగా బీసీలకు జరిగే అన్యాయాల గురించి వారు చేసే సేవలు గురించి మోసే పల్లకీల గురించి ఈ డబ్ల్యూ ఎస్ గురించి 29 జీవో గురించి క్రిమిలేయర్ పద్ధతి గురించి ఇంకా ఎన్నో రకాలుగా ఎన్నో విధాలుగా మనం సేవకులుగానే మిగిలిపోతున్నం తప్ప రాజ్యాధికారం చేపట్టలేమని తెలియజేయడానికి వస్తున్నారు కాబట్టి ఇట్టి మీటింగ్కి మీరు మిస్ అయినట్లయితే మీ భవిష్యత్తు తరాలకి మీరే జవాబుదారీ అవుతారు కాబట్టిఈ కార్యక్రమం తో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని ఈ కార్యక్రమం లో సరికొండ రామకృష్ణ రాజు పోగుల సైదులు కర్నాటి శివకృష్ణ సింగర్ రాంబాబు గాదుగోని మహేష్ గౌడ్ ఆధార మురళి పున్న రాములు, బంటు కవిత చిలుకూరి శ్యామ్ చేగొండి మురళి యాదవ్ ఈశ్వర చారి దుర్గయ్యతిరుమలగిరి అంజి, మహేష్ గౌడ్, బాచి, ప్రవీణ్, యశ్వంత్, నవీన్, నరేష్, ఇంద్రాచారి, అంజి, అశోక్ , సురేష్ యాదవ్, చిలకల దాశరాజు జయరాజు మురళి యాదవ్, మురళి, బలు, గంగాధర్, రవి, మురళి ముదిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలి

**-తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, జర్నలిస్ట్ లపై తప్పుడు కేసులు బనయించి అక్రమ అరెస్టులు చేస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కొరకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**తరంగాలు/ నల్గొండ ఆర్సి**
"చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండగ" సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు.. జ్ఞానదీపం వెలగేలా లక్ష్మీదేవి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కోరుకున్నారు. ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింపచేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**-జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**తరంగాలు/నల్గొండ ఆర్సి:**
జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలన్నారు.ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలను, సరికొత్త వెలుగులతో ప్రకాశించాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపునజిల్లా ఎస్పి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పండుగను సురక్షితంగా నిర్వహించుకోవాలని బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.

## నర్సింగ్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా సువత్సల



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నర్సంపేట మెడికల్ కాలేజ్ కు అనుబంధ నర్సింగ్ కాలేజ్ నూతన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా సువత్సల నియమితులయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ గా చంద్రకళ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు బుధవారం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ దాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## వైన్స్ లో ప్రత్యేక కౌంటర్ ఓపెన్
# చోద్యం చూస్తున్న ఎక్సైజ్,టాస్పోర్ట్

**-మోత్కూర్ కి చెందిన విలేకరి కనుసన్నల్లో నడుస్తున్న అక్రమ వ్యాపారం**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని వైన్స్ షాపులు సిండికేట్ అయి బెల్ట్ షాపులకు అమ్మేందుకు ప్రత్యేక హోల్ సేల్ కౌంటర్ తెరిచి మద్యం అమ్మకాలు చేస్తున్న వైన్స్ షాప్ యజమానులు, ఒక్కో బాటిల్ పై 8 శాతం అక్రమంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.అక్రమ మద్యం అమ్మకాల వెనుక మోత్కూర్ కి చెందిన ఒక విలేకరి కనుసన్నల్లో నడుస్తున్న అక్రమ వ్యాపారం,ఎక్సైజ్,టాస్ఫోర్స్ అధికారులు మామూళ్ల మత్తులో మునికి తేలుతున్నారా లేక ఈ విషయం వాల్ల కంటపడడం లేదా? మార్క్ గా మిగిలిన వైనం, మద్యం ప్రియులకు వైన్స్ షాప్ లో దొరకని కెఎఫ్సి బ్రాండ్ బెల్ట్ షాపులో దొరకడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.నాసిరకం మద్యం అంట కడుతున్నారని అంటున్న మద్యం ప్రియులు. వైన్స్ లపై ఎక్సైజ్ అధికారులది సరియైన పర్యవేక్షణ లేకపోవడమే అంటున్న మద్యం ప్రియులు, రోజుకో కొత్త కొత్త పేర్లతో అమ్ముతున్న బీర్లను చూసి ఆశ్చర్యపోతున్న మద్యం ప్రియులు. ఈ విషయాన్ని పూర్తిగా పర్యవేక్షణ చేసి సమస్య పరిష్కారం చూపుతారో లేక చూసి చూడనట్లు వదిలేస్తారో ఎక్సైజ్, టాస్ఫోర్స్ అధికారులకే తెలియాలి, సుమారుగా ఒక ఊరికి 8 లేక12 బెల్ట్ షాపులు నడుస్తున్న పట్టించుకునే సరైన అధికారులు లేరని అనుకోవాలేనా అంటున్న మద్యం ప్రియులు.

# అక్రమ నిర్మాణాలు కూల్చేది ఎన్నడో??





**-పట్టించుకోని కేసముద్రం గ్రామ పంచాయతీ అధికారులు**
**-సంవత్సరాలుగా సాగుతున్న అక్రమ నిర్మాణ సమస్య**
**-నోటీసులతో చేతులు దులుపుకుంటున్నారు... చేతులు తడిపినందుకేనా అనే అనుమానాలు?**

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రం లో అక్రమ నిర్మాణాలు యాదేచ్ఛకంగా కొనసాగుతున్నాయి.ఇది అధికారుల అలసత్వమా? నిర్లక్ష్యమ? లేక అక్రమ నిర్మాణదారుల బరితెగింపులా అనీ కేసముద్రం పట్టణ ప్రజలు ముక్కున వెలుసుకుంట్టున్న పరిస్థితి నెలకొంది.ఒక సామాన్యుడు రెండు గదుల గృహ నిర్మాణం చేపట్టాలంటే పర్మిషన్ల పేరుతో గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పించుకునే అధికారులు అదే బడా వ్యాపారస్తుల నిర్మాణ సముదాయలకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. యాదేచ్ఛకంగా అధికారుల కళ్ళేదుట బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు నిర్మించినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక అనుమానాలకు తావిస్తుంది..వివరలోకి వెళితే కేసముద్రం మండల కేంద్రం నడిబొడ్డున మార్కెట్ రోడ్ లో భద్రకాళి టెక్స్టైల్స్ షాపింగ్ కాంప్లెక్స్ జి ప్లస్ టు అనుమతులు పొంది పంచాయతీరాజ్ చట్టం - 2018 నియమ నిబంధనలను అతిక్రమించి జి ప్లస్ టు ఉన్న నిర్మాణాన్ని బహుళ అంతస్తుల ఐదు పోర్లతో నిర్మాణం చేపట్టి ఎలాంటి ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటించకుండా నిర్మాణం చేపట్టారు.అట్టి ప్రదేశంలో అంత పెద్ద బహుళ అంతస్తులు నిర్మాణానికి అనువైన ప్రదేశమేనా? అంతటి అంతస్థకు ఆ ప్రదేశంలోని నేల సరి అయినదేనా అని, అనేక ప్రశ్నలకు తావిస్తున్నది. అట్టి బహుళ అంతస్తుల నిర్మాణంతో చుట్టుపక్కల ఉన్నటువంటి నిర్మాణాలకు ప్రమాదం జరుగుతుందా అనేది చర్చ జరుగుతుంది.గతంలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ అదనపు అంతస్తుల నిర్మిస్తున్న సమయంలో ఒక భవన నిర్మాణ కార్మికుడు పై అంతస్తూ నుండి పడి మృతి చెందిన కూడా ఏ మాత్రం నిర్మాణం ఆపకుండా నిర్మాణాలు పూర్తి చేసిన పరిస్థితి ఉంటే అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ యజమాని తో కుమ్మక్కై అయ్యారని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.ఎన్నో సంవత్సరాలుగా ఈ తతంగం జరుగుతున్న కూడా అధికారులు కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు పాల్పడకపోవడం ఆంతర్యం ఏమిటో అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. అధికారులు చట్టలను కేవలం నిరుపేదలపైనే ప్రయోగిస్తారు. బడా వ్యాపారస్థులకు కొమ్మకాస్తున్నారు అనేది ప్రజల ఆరోపణలను నిజం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇట్టి సమస్యపై వెంటనే స్పందించి చట్టానికి లోబడి చర్యలు తీసుకుంటారని,అలాగే ఇంకా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తారని, చట్టాలపై నమ్మకం కలిగిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) లక్ష్యం



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని గణపతి మినీ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యూ జే ఐ జే యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండారు మధు, దూదికట్ల రామాచారి, వేల్పుల రాజేశ్ యాదవ్, రాము, శాగంటి శ్రీనివాస్, మారపాక జగన్ , తాడూరి ఉమేష్ శర్మ , చెలమల్ల కిరణ్ , చేలమల్ల బాలకృష్ణ ,గంధసిరి యకాంబ్రం,కందుకూరి రాజు చారి, మంద విక్రమ్, బోడ ప్రశాంత్, మిట్టగడుపుల మహేందర్, ఎర్నం శ్రీరాములు, కాసు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రా తో అత్యధిక దిగుబడులు.



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
మహీంద్రా అగ్రి సొల్యూషన్ కంపెనీ సీడుతో అత్యధిక దిగుబడి సాధించవచ్చు అని కంపెనీ టెరిటరీ మేనేజర్ రవితేజ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణపురం , సపవట్ తండాలో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రకాలు అయిన మహీంద్రా సౌభాగ్య గోల్డ్ రకం అత్యధిక దిగుబడితోపాటు గింజ నాణ్యత వస్తుందన్నారు. పంట వ్యవధి 130 నుండి 135 రోజుల మధ్య ఉంటుందన్నారు గ్రామంలో మహేంద్ర సౌభాగ్య గోల్డ్ రకం సేద్యం చేసి అత్యధిక దిగుబడి సాధించిన రైతు సపవట్ హాము‌ను కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ అయ్యప్ప ఎంటర్ప్రైజెస్ ఓలం సందీప్, బైరబోయిన అశోక్, రైతులు వీరన్న , మంగు, నీమా, మహేష్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలోని అబిద్‌నగర్ లో విషాదం చోటు చేసుకుంది. ఊరు పక్కనే ఉన్న చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి. మృతులు శాశి, చరణ్ .వీరిది బోడుప్పల్,ఉప్పల్ వాసులుగా గుర్తింపు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మృతురాలికి నివాళులర్పించిన అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి ఇందిర ,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన చింతల ఐలమ్మ మరణించగా వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం స్టేషన్ ఘన్పూర్ అధికార ప్రతినిధి ఏడ్ల వెంకటస్వామి .అలాగే 2000/- ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఐలయ్య తాళ్లపెల్లి యాదగిరి సూర సమ్మయ్య ఎడ్ల రాజు తాటికాయల రమేష్ ఎడ్ల వెంకటస్వామి ఎడ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ ప్రజలందరికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాల్సిందిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు.

# ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పైన అవగాహన కార్యక్రమం




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బుధవారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపైన పంచాయతీ కార్యదర్శులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు,ఐకేపీ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్లకు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు, ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే పైన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి (డిఆర్డీఓ)టి నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో బ్లాక్ లను ఏర్పాటు చేసి ఒక్కొక్క బ్లాక్ లో 150 కుటుంబాలకు ఒక్క ఏన్యూమరేటర్ని ఏర్పాటు చేయాలని, పది మంది ఏన్యూమరేటర్లకు ఒక్క సూపర్వైజర్ నియమాకం వారు ఏన్యూమరేటర్ చేసిన సర్వేలో పది శాతం తనిఖీ చేయాలని అన్నారు. నవంబరు 01 నుంచి 03 వరకు ఇండ్ల జాబితా సిద్ధం చేయాలి. జాబితా అనంతరం నవంబరు 06 నుంచి 18 వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుటుంబ వివరాల షెడ్యూల్, ఏన్యూమరేటర్ సేకరించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సేకరించిన కుటుంబ వివరాలను నవంబరు19 నుంచి 27 వరకు కంప్యూటర్లో ఎంటర్ చేయించాలి. ఏన్యూమరేటర్ దగ్గర ఉండి తప్పులు దొర్లకుండా నమోదు చేయించాలని అన్నారు. ఇలా కంప్యూటర్ లో ఎంటర్ చేసిన వివరాలను నవంబరు 27 నుంచి 30 వరకు ప్రభుత్వానికి సబ్మిట్ చేయాలని అన్నారు. అనంతరం టిఓటీ శేఖర్ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్, మండలాభివృద్ధి అధికారి జె రాములు నాయక్, ఇంచార్జి ఎంపిఓ మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది ,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి బదావత్ ప్రశాంత్



**తరంగాలు/ చెన్నారావుపేట:**
రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి బదావత్ ప్రశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సునీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ప్రశాంత్,వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నవంబర్ నెల 3,4,5 తేదీలలో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. రాష్ట్ర సాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని ఇంచార్జ్ హెచ్ ఎం సునీత, ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

-తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే ఈ దీపావళి పండుగ. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు జ్ఞానదీపం వెలిగేలా లక్ష్మీదేవి ఆశీర్వదించాలని బీర్ల ఐలయ్య కోరుకున్నారు. ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగు రేఖలను ఇనుమడింప చేయాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూముల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**-ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకునే వారు ఎవరు...?**

**-పేదలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం...**

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిఐటియు బొల్లం ఎల్లయ్య**



**తరంగాలు న్యూస్ నెల్లికుదురు....**
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిఐటియు నాయకులు బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ.... రామన్నగూడెం గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదల పరిస్థితి దయనీయంగా మారింది అని తెలిపారు. 1996లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో పక్క ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఆ భూమిని నిరుపేదల కోసం కేటాయించడం జరిగింది. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కొంతకాలం వారు గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉన్నారు. ఇలా రోజులు గడుస్తున్న వారికి పక్క ఇల్లు నిర్మించుకుని స్తోమత లేక పోయింది ప్రభుత్వాలు కూడా వారికి ఎలాంటి ఆర్థిక సహకారం అందించకపోవడంతో వారి కుటుంబాలు గడిచే పరిస్థితి కూడా లేక పోయింది అలాంటి పరిస్థితులలో కుటుంబాలతో సహా జీవనోపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లడం తో గ్రామాలలో ఉన్న వారికీ కేటాయించిన భూమి లో గత ప్రభుత్వం అందుకు సంబంధించిన అధికారులు మరల సర్వేలు నిర్వహించి ప్రస్తుత కోపరేటివ్ బ్యాంక్ గోదాం ని నిర్మించడం జరిగింది .అందువల్ల పేదలు వారి భూమిని కోల్పోయారు కాబట్టి పక్కనే మిగిలిన 2 ఎకరాల భూమిలోనైనా మాకు ఇందిరమ్మ ఇల్లు పక్కాగా నిర్మించి ఇవ్వాలని వారి డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు ఆదోద యాకూబ్, మల్లేపల్లి వెంకన్న, కాశమల్ల వెంకటయ్య, పల్లె సాయిలు, పల్లె వంశీ, పల్లె గౌస్ బాబు, చందపాక యాకయ్య, గునిగంటి బాలకృష్ణ, చందపాక ఎల్లయ్య, మేర్గు యాకయ్య, మెర్గు లక్ష్మణ్, నాగేల్లి సందీప్, కాశమల్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు....

# సకల ఉద్యోగుల,సమ్మేళనం సమారాధనను విజయవంతం చేయండి.

**-అతిధులకు అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలి**

**-కార్యక్రమం అయిపోయేంతవరకు అప్రమత్తంగా ఉండాలి**

**-జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నవంబర్ నెల 3వ తేదీన జరిగే ఉద్యోగుల సమ్మేళనం,వనసమారాధన కార్యక్రమం నిర్వహించే చెరుకూరి వారి తోటను జెఏసి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు సందర్శించారు.బుధవారం హైదరాబాద్ నుండి వచ్చిన ఏలూరి 3వ తేదీ జరిగే కార్యక్రమ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ప్రధాన వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వేరే మరొక వేదిక ను ఈరోటుచేశామన్నారు. అలాగే ముఖ్య అతిధులు,విశిష్ట అతిధిలు,జిల్లా అధికారులు,ఇతర ఉన్నంతధికారులు,మంత్రులు, ఎం ఎల్ ఏ లు వంటి వారిని ఆహ్వాణించడం ముగిసిందన్నారు.ఆ రోజు జరిగే కార్యక్రమానికి వచ్చిన వారిని సాధారంగా ఆహ్వానించేందుకు ప్రత్యేక బృందలను కేటాయినిన్నట్టు చెప్పారు. ముఖ్యగా భోజనాలు,పార్కింగు,బస వంటి కార్యక్రమాలకు సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్టు వివరించారు. అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమం ఐనందున ఎక్కడ లోటు లేకుండా చూసుకోవాల్సిన భాద్యత నిర్వాహక్కులపై ఉందని ప్రతీ ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా ఉన్న అన్ని కేడర్ల ఉద్యిగులు కుటుంబాలతో పాటు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నందనవనం ఆక్రమణదారుల తొలగింపునకు ఆదేశం

**-అర్హులకు న్యాయం చేయాలి**

**-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
రంగారెడ్డి జిల్లా ఎల్. బి. నగర్ నియోజకవర్గం పరిధిలోని నందనవనంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను అక్రమంగా ఆక్రమించుకున్నవారిని తక్షణం ఖాళీ చేయించి అర్హులైన వారికి అందించాలని రెవెన్యూ. హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం సచివాలయంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మంకాల్,నందనవనంలో ఉన్న ఇండ్ల సమస్య,కేటాయింపుపై అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధప్రకాష్,ప్రజావాణి నోడల్ ఆఫీసర్ డి.దివ్య,ప్రస్తుత రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన డాక్టర్ ఎస్.హరీష్,కె.శశాంక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ ఇండ్లను ఆక్రమించుకున్నవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఎలాంటి రాజకీయ వత్తిడులకు తలొంగ వద్దని అధికారులకు సూచించారు .నందనవనంలో జె ఎన్ యూ ఆర్ ఎం పథకం కింద ప్రభుత్వం నిర్మించిన ఇండ్ల కోసం 2019లో దరఖాస్తు చేసుకొని, లబ్ధిదారుని వాటా చెల్లించిన వారి ఇండ్లను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకోవడం పట్ల మంత్రి తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం చేయాలని, అక్రమంగా ఆక్రమించుకున్న వారినుంచి ఇండ్లు స్వాధీనం చేసుకొని వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే మంకాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో ఉన్న న్యాయపరమైన సమస్యలను తక్షణం పరిష్కరించి, అర్హులైన వారికి కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ రెండు అంశాలపై పూర్తిస్థాయి నివేదికను తనకు అందించాలని, వీలైనంత త్వరితగతిన ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు అన్యాయం జరిగితే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. ప్రజావాణిలో గృహనిర్మాణానికి సంబంధించి వచ్చే ఫిర్యాదులను సచివాలయంలోని తన కార్యాలయానికి పంపించాలని నోడల్ అధికారికి దివ్యకు సూచించారు.వాటి పరిష్కారానికి తన కార్యాలయంలో ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు.

# రాష్ట్రస్థాయి ఆటల పోటీలు పనులను పరిశీలన

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
రాష్ట్రస్థాయి 68 వ, అండర్ 17 ఇయర్స్ బాల,బాలికల బాస్కెట్బాల్ గేమ్స్ నవంబర్ 2 నుండి 4 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ ఏర్పాటు చేస్తున్నరూ. ఈ యొక్క,పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి . నిర్వహణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయని ఎస్ జి ఎఫ్ ఐ నిర్వాకులు, పరిశీలిస్తున్నారు .ఈ సందర్భంగా స్థానిక హెడ్మాస్టర్ రాజు, బి.నరేందర్ పీ.డీ.లు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, సిహెచ్ ఐలయ్య, డి. విజయ చందర్, డి .సునీల్ N. వెంకటేశ్వర్లు,S.ఉపేందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తల్లాడ:**
విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. తల్లాడ లోని బాల భారతి విద్యాలయాన్ని బుధవారం సందర్శించారు.పాఠశాలలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిల్లలతో కలిసి ఎంపీ దీపావళి వేడుక జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నరిగే( మిల్లు )రమేష్ కుమార్తె మృతి పట్ల సంతాపం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
పాల్వంచలోని రైసు మిల్లుల యజమాని నగిరే(మిల్లు )రమేష్ కుమార్తె సోని భవాని అనారోగ్యంతో మరణించారు.శాస్త్రి రోడ్డులోని రమేష్ నివాసంలో భవాని భౌతికకాయానికి డీసీఎంఎస్ చైర్మన్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు.రమేష్ కుటుంబసభ్యులను ఓదార్చారు. సంతాపం,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్, వ్యాపారస్తులు లింగా రమేష్(తిరుమల),సి.హెచ్.వెంకటేశ్వర్లు, దూళిపాల కుమారస్వామి,గోపాల కృష్ణ,మండల సత్యనారాయణ,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగెం బీఆర్ఎస్ నాయకులతో చల్లా సమావేశం..



**తరంగాలు /సంగెం**
మండలంలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామాలలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. గ్రామాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, రైతుబంధు, రైతుభీమ రాక,విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు కష్టాలు పడుతున్నారని, ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, ప్రజా పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేయడంతో గ్రామాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...గ్రామాల వారీగా కార్యకర్తలతో కలిసి సమావేశాలు నిర్వహించాలని సమన్వయ కమిటీ సభ్యులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామాల్లోని కార్యకర్తలకు ఏదైనా సమస్యల ఎదురైతే పరిష్కరించాలన్నారు. అవరసరమైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు.ఆరు గ్యారెంటీల హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజురై ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన వారికి బిల్లుల గురించి నాయకులు మాజీ ఎమ్మెల్యే ని అడగగా బిల్లుల మంజూరుపై కోర్టులో కేసు నడుస్తున్నదని,త్వరలోనే సానుకూలంగా తీర్పు వస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు సారంగపాణి, బుక్క మల్లయ్య, జక్క మల్లయ్య, సదానందం, దిలీప్ రావు, బాలకృష్ణ, గోవర్ధన్, దొనికల మల్లయ్య, దోపతి సమ్మయ్య, బిఆర్ఎస్ మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.





తరంగాలు/ నడికూడ

నడికూడ మండలంలోని వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పి ఎ సి ఎస్ కమలపూర్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో బుధవారం రోజు ఉదయము 10 గంటలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. అనంతరం చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కెటాయించిన సెంటర్లో మాత్రమే విక్రయించాలి అలాంటప్పుడే ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు 500/- రూపాయల బోనస్ వర్తిస్తుంది. దారులకు విక్రయించి మోసపోకూడదు అని తెలియ పరిచారు. ఇట్టి కార్యక్రమానికి పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి మరియు పి ఎ సి ఎస్ డైరెక్టర్ బద్దిపడకు శ్రీలత-తిరుపతి రెడ్డి, ఏ ఈ ఓ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యార రఘు, సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దబోయిన రవిందర్, సీనియర్ నాయకులు ఎరుకల అంజిరెడ్డి, పెండ్యాల విక్రం రెడ్డి, చెరుకుపల్లి రామచంద్రారెడ్డి, చెరుకుపల్లి సమ్మిరెడ్డి, చెరుకుపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పాక పోచయ్య, ఆకుల రాజు, ఎరుకల అనంతరెడ్డి, గునిగంటి సదానందం, కారోబార్ వంగ రవీందర్, గ్రామ రైతులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, చెరుకుపల్లి రామిరెడ్డి, చిప్ప రాజేందర్, పెగడ సమ్మయ్య, సెంటర్ ఇన్చార్జీలు పెండ్యాల మహేందర్ రెడ్డి, పెగడ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 3 తారీకు బీసీ గర్జన విజయవంతం చేయాలి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

నవంబర్ మూడో తారీఖున మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంప్ లో జరిగే బీసీ గర్జన భారీ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులంతా స్వచ్ఛందంగా హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ వడ్డెర హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుతల్ల మహేష్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలి

-సంగిశెట్టి క్రిస్టఫర్



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జైలు జీవితం గడిపి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మలిదశ ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందో అని ఆయన ప్రశ్నించారు, పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు ఆయా జిల్లాలలో జైలులోఉద్యమకారుల ఐడెంటి కార్డులు ద్వారా అలాగే పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ రిమాండ్ కాఫీ చార్జి సీట్ కాపీ వీటన్నిటిని పరిశీలించి,ప్రజా పాలన కార్యక్రమంలో నమోదు చేసుకున్న వాటి వివరాలను సేకరించడంలో గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు నమ్మకం ఉన్నదని వెంటనే ఉద్యమకారులను గుర్తించి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు.

# వృద్ధ దంపతుల ఫిర్యాదు తో ఇద్దరు కుమారులపై కేసు

వెల్దండ, తరంగాలుద

వెల్దండ మండల పరిధిలోని అంతిరెడ్డిపల్లి గ్రామంలో చంద్రారెడ్డి మరియు కళావతమ్మ అనే వృద్ధ దంపతులు, తమను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు కుమారులపై మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తండ్రికి సంబంధించిన పొలాన్ని రిజిస్టర్ చేసుకున్న కుమారులు వృద్ధాప్యంలో తమకు అండగా ఉండవలసిన సమయంలో ఇబ్బందులకు గురి చేస్తుండడంతో, చంద్రారెడ్డి దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్సై కురుమూర్తి ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేశారు.

# ఐక్యతను చాటే ఉద్యోగుల సమ్మేళనం







-వనసమారాధనను విజయవంతం చేయాలి

-జేఏసీ మహిళా విభాగం నేతలు పిలుపునిచ్చారు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

బుధవారం టీఎన్జీవోస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుల వన భోజనాలకు విరుద్ధంగా జరుగుతున్నా సకల ఉద్యోగుల సమ్మేళనం,వన సమారాధన కార్యక్రమం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం వత్తిడికి లోనియ్యే మహిళలకు వనశమారాధన వంటి కార్యక్రమాలు అటవిడుపుగా ఉంటాయని మహిళా సంఘాల నేతలు అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిగా ఖమ్మం లో చెరుకూరి మామిడి తోటలో జరుగుతున్న వనసమారాధన కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో సంతోషమన్నారు. మహిళలకోసం రూపొందించిన క్రీడా పోటీల్లో మహిళలు అన్ని విభాగాల్లో పోటీచేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జేఏసీ నేతలు మారం జగదీశ్వర్,ఏలూరి శ్రీనివాసరావు ఆయా కార్యావర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ మహిళా ఉద్యోగి విధిగా పాల్గొని ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విధిగా పాల్గొనాలని కోరారు.విలేఖరుల సమావేశంలో జి ఉష శ్రీ,పి.సుధారాణి,ఎస్ లలిత కుమారి,జి లలితమ్మ, కె పద్మజ,సి హెచ్ రోజా,స్వరూప, నాగమణి, షమ్మీ, శ్వేత,జి రమ,కె సుధా,ఎన్ విజయ,ఎస్ భవాని,పద్మ,పి చంద్రకళ,జి లావణ్య,టి భవాని,కేశవ లక్ష్మి, శ్రావణి,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులతో చల్లా సమావేశం..





-ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్..

-ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది..

-రైతుబందు, రైతుభీమ రాక, విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు కష్టాలు పడుతున్నారు..

తరంగాలు/ సంగెం

నియోజకవర్గంలోని సంగెం మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం రోజున హనుమకొండలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామాలలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. గ్రామాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, రైతుబందు, రైతుభీమ రాక, విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు కష్టాలు పడుతున్నారని,ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని,పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేయడంతో గ్రామాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. గ్రామాల వారీగా కార్యకర్తలతో కలిసి సమావేశాలు నిర్వహించాలని సమన్వయ కమిటీ సభ్యులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామాల్లోని కార్యకర్తలకు ఏదైనా సమస్యల ఎదురైతే పరిష్కరించాలన్నారు. అవరసరమైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు. ఆరు గ్యారెంటీల హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన వారికి బిల్లుల గురించి నాయకులు మాజీ ఎమ్మెల్యే ని అడగగా బిల్లుల మంజూరుపై కోర్టులో కేసు నడుస్తున్నదని, త్వరలోనే సానుకూలంగా తీర్పు వస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి విడుదల చేయకుంటే బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు హెచ్చరిక

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజుల దీక్షను రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ చేస్తున్న పోరాటాలకు మా యజమాన్యాల మద్దతు సంపూర్ణంగా ఉంటుంది. ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వెల్లడి పెండింగ్స్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకుంటే జిల్లాలో మంత్రులను అడ్డుకుంటాం. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజుల దీక్ష కార్యక్రమాన్ని స్థానిక ఖమ్మం నగర కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు పాల్గొని దీక్ష కార్యక్రమాన్ని పూలదండలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ ఇవ్వకుండా గత ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసింది నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కూడా అదే పోకడలు పోతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిని సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు.దీక్ష కార్యక్రమానికి మద్దతుగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సంస్థలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ చేసే ప్రతి పోరాటానికి మా యాజమాన్యాల మద్దతు ఉంటుందని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ దశలవారీగా జిల్లా కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా పెండింగ్ బకాయిల విడుదల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నాం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రయోజనం లేకుండా పోతుంది తక్షణమే వీళ్ళు స్పందించి విద్యారంగానికి ఇవ్వాల్సినటువంటి నిధులను విడుదల చేయకుంటే జిల్లాలో ముగ్గురు మంత్రులను సైతం అడ్డుకుంటామని తెలియజేశారు. కార్యక్రమానికి మద్దతుగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ రమేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ చేసే ప్రతి పోరాటంలో డివైఎఫ్ఐ మద్దతు ఉంటుందని విద్యా రంగ సంస్థల పరిష్కారం కోసం మరింత కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి శేషు జిల్లా కమిటీ సభ్యులు ఉమేష్,రాగిణి నాయకులు శ్రీలత,సంతోష్,మణికంఠ తరుణ్, వంశీ పూజిత సింధు స్వాతి తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు డైట్ చార్జీలు 4000 రూపాయలు పెంచాలి.

-డైట్ చార్జీ పెంపు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులపై కేవలం కంటితుడుపు చర్య .

-రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం తీవ్రంగా ఖండించారు.

-సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు పెంచిన డైట్ కాస్మొటిక్ చార్జెస్ వలన సరైన న్యాయం జరగలేదు .

-రాష్ట్ర ముఖ్యమంత్రి డైట్ చార్జీలు లపై పునపరిశీలన చేసి నాలుగు వేల వరకు పెంచాలి.

-ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఇది కేవలం కంటితుడుపు చర్య అని టిఎస్ఎఎస్ఏ నాయకులు ఖండించినారు.

-కేవలం నిప్పులమీద నీళ్లు చల్లినట్టులే .

-టిఎస్ఎస్ఏ ఎన్నో ధర్నాలు చేసినా సరైన న్యాయం విద్యార్థులకు దక్కలేదు.

-4000 రూపాయలు పెంచేవరకు టిఎస్-ఎస్ఏ పోరాటం ఆగదు.

-విద్యార్థులకు చాలి చాలని డైట్ చార్జెస్.

-తెలంగాణలోని వసతిగృహాల్లో డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు



**తరంగాలు/హైదరాబాద్ సిటీ/**
తెలంగాణలోని సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచింది. అన్ని రకాల గురుకులాలు, పలు శాఖలకు చెందిన అనుబంధ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 3 నుంచి 7వ తరగతి వరకు రూ.950గా ఉన్న డైట్ ఛార్జీలను రూ.1,330కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1,540కి పెంచారు. ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి రూ.2,100కి పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,65,700 మంది హాస్టల్ విద్యార్థులు ఉన్నారు. 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.75 నుంచి రూ.275కి పెంచారు.తెలంగాణ సోషలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మరియు గురుకులాల విద్యార్థులకు డైట్ చార్జీలని పెంపు చేశామని చెప్పుకోవడం ఏమాత్రం అర్షించదగ్గ విషయం కాదు ఎందుకంటే ఇప్పుడున్న పరిస్థితులలో మార్కెట్ రేట్లకు అనుగుణంగా వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు మూడు వేల నుంచి 6000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుంది కానీ ఈ దేశ బావి భారత పౌరులను చెప్పుకునే విద్యార్థులకు కేవలం 2100 తోటి సరిపెట్టే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ఎలా గొప్పగా ప్రకటించామని సంకలు గుద్దుకోవడం చాలా సిగ్గుచేటు చాలా దుర్మార్గం పేద బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను మానసికంగా శరీరకంగా అనారోగ్యం పాలు చేయడానికి ఒక దుర్మార్గమైన నిర్ణయం తీసుకుని చాలా స్పష్టంగా అర్థమవుతుంది ,ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే మూడు వేల నుంచి 4000 రూపాయలు చేయాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వాన్ని మరొకసారి హెచ్చరిస్తుంది ఎట్టి పరిస్థితుల్లో 2100 ,రూపాయలు మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదు దీని మీద పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తా అని తెలియజేయడం జరిగింది.




## నవంబర్ 3న బీసీ గర్జన ను విజయవంతం చేయాలి

-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలో బీసీల రిజర్వేషన్ సాధనకై నవంబర్ 3వ తారీఖున ఏర్పాటు చేసిన బీసీ గర్జన మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడుతూ బీసీల హక్కులకై రిజర్వేషన్ల సాధనకై రాజ్యాధికారం సాధించాలని అనేక సంవత్సరాల నుంచి ఎందరో బీసీ నాయకులు ఉద్యమం చేస్తున్న ఇప్పటివరకు సాధించలేకపోవడం బాధాకరమన్నారు మేకపోతుల నరేందర్ గౌడ్ బీసీ హక్కులకై పాదయాత్ర చేపట్టిన ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన బీసీ సమావేశంలో అప్పటి గవర్నర్లను కేంద్ర మంత్రులను ఖేరావ్ చేయడం వంటి కార్యక్రమాల ఫలితంగానే కులగన్న చేపడుతున్నారన్నారు ఇప్పటికన్నా బీసీలంతా ఒకే వేదిక పైకొచ్చి సమిష్టిగా కొట్లాడితే మన హక్కులను సాధించుకోవచ్చు అన్నారు మరొకసారి బీసీల ఆత్మగౌరవ ఉద్యమం మొదలైంది అన్నారు ఈ ఉద్యమంలో బీసీల హక్కులు రిజర్వేషన్లు రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణారాజు రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ జేఏసీ కో కన్వీనర్ కోల సైదులు బీసీ సీనియర్ నాయకులు జయరాజు బీసీ ఉద్యోగ సంఘం నాయకులు సున్నం వెంకన్న గౌడ్ విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీరాములు చారి సతీష్ శివకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలప్రజలకి దీపావళి శుభాకాంక్షలు

-తెలియజేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బుధవారం రోజు మండల ప్రజలకు మరియు అధికారులకు దీవాళి శుభాకాంక్షలు తెలిపారు. క్రాకర్స్ కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించండి. చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి. ఈ పండుగ ప్రతీ కుటుంబంలో వెలుగులు నింపాలని,చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి.దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి.నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని దీపాల కాంతులవలె గుండాల మండలంలో ప్రతి ఇంటా వెలుగులతో నిండాలిని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ సుద్దాల కాంగ్రెసు పార్టీ మాజీ కో ఆప్షన్ సభ్యులు దంతూరి మల్లయ్య గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహలతో దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు కోరుతూ పీడీఎస్యూ వినతి



**ఆమనగల్లు, తరంగాలు**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ నడుస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ విద్యార్థి సంఘం అమంగల్ మండల విద్యా అధికారికి వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా పీడీఎస్యూ రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ, లెనోరా ప్రైడ్ స్కూల్ పైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆమనగల్లులోని అన్ని ప్రైవేట్ స్కూళ్ల సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా కోరామని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు నితిన్, మల్లేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు జవాబుదారి తనంగా ఉండాలి
























### ప్రజా క్షేత్రంలో సమస్యలు వెలికితీయాలి

### వర్దన్నపేట ప్రెస్ క్లబ్ కు అండగా ఉంటా

### కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**తరంగాలు ప్రతినిధి/ వర్దన్నపేట**

విలువలతో కూడిన జర్నలిజంతో,జర్నలిస్టులు సమాజానికి,ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.బుధవారం వర్దన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంలో,ప్రజలను చైతన్యపరచాలనే సద్భావనతో నిష్కలమైన మనసుతో జర్నలిస్టులు అందరు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.ఎవ్వరికి కూడా తలవంచక శక్తి యుక్తితో ప్రయాణం చేసినట్టయితే వాస్తవాలు చూసి, వాస్తవాలు తెలుసుకొని వాస్తవమైన వార్తలు రాస్తేనే ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎవరో చెప్పిన అపోహలను నమ్మి వార్తలు రాయకుండా, ప్రత్యక్షంగా చూసినప్పుడు, తెలుసుకున్నపుడు, క్షేత్ర స్థాయిలో ప్రయాణం చేసి వాస్తవాలను వెలికి తీసి ఈ సమాజానికి అందించాల్సిన బృహత్తరమైన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.ప్రజా క్షేత్రంలో మంచి అనిపించుకుంటే రాబోయే రోజుల్లో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకొని కమిటీ నియమించుకోవడం శుభ పరిణామం అని,జర్నలిస్టులకు,ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని హామీ ఇచ్చారు.ప్రతి జర్నలిస్ట్ అందరిని సమన్వయం చేసుకుంటూ ఐక్యతతో పని చేయాలని సూచించారు.అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఈగ మల్లేశంను,అతిధులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,వర్ధన్నపేట ఎస్సై చందర్,కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్,మంచాల రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజుకుమార్,జిల్లా నాయకులు కొండేటి సత్యం,బిఆర్ఎస్ నాయకులు సిలివేరు కుమారస్వామి,తుమ్మల యాకయ్య,కరిమిళ్ల సంపత్ రావు,ఎండీ రహీం,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకురాలు ఇల్లందుల ఎలీషా, తీగల సునీత,నాయకులు పోశాల వెంకన్న గౌడ్, నాంపల్లి రవి, గుజ్జ రవీందర్ రెడ్డి,భాను ప్రకాష్,మల్లు నాయక్,సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి,మండల సహాయ కార్యదర్శి సాతుపెల్లి భాస్కర్,మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, మాదిగ జేఏసీ నాయకులు జన్ను రాములు, వల్లందాసు కుమార్, జక్కి శ్రీకాంత్,మారపాక ఎల్లయ్య, కంజర్ల మహేష్, పర్వతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదురుకోల నాగరాజు, రఫీ ఎండీ, నాగుల రాజు, శ్రీకాంత్, చందన్, వర్దన్నపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ,ట్రెజరర్ పిట్టల భాస్కర్,ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు కత్తి వేణు కుమార్,గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్, ఆభర్ల రాజ కొమురయ్య,హరీష్,అనిల్ సట్ల,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నెక్ట్స్ అంతా మనదే.!

## నాతో నాకే పోటీ అంటున్న మీనాక్షి చౌదరి



నెక్ట్స్ అంతా మనదే అంటుంది ఓ హీరోయిన్. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా నాదే అంటున్నారామె. రాబోయే సినిమాలన్నీ ఈ భామవే.పైగా స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతున్నారు ఆ భామ. మరి హీరోలందర్నీ టార్గెట్ చేస్తూ సైలెంట్ కిల్లర్ ఆఫ్ సౌత్ సినిమాగా మారిపోతున్న ఆ బ్యూటీ ఎవరో చూద్దామా..?కొందరు హీరోయిన్లకు అదృష్టం కాస్త ఆలస్యంగా తలుపు తడుతుంది. మీనాక్షి చౌదరి విషయంలోనూ ఇదే జరుగుతుందిప్పుడు. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదుతో హీరోయిన్‌గా పరిచయం అయిన ఈ బ్యూటీ..రవితేజ ఖిలాడీలో నటించారు. కానీ రెండూ ఫ్లాప్ అవ్వడంతో ఈమెపై చర్చ జరగలేదు. హిట్ 2 హిట్టైనా కరెక్ట్ బ్రేక్ అయితే రాలేదు ఈ బ్యూటీకి. శ్రీలీల జోరు కాస్త తగ్గుతుండటంతో మీనాక్షి పేరు గట్టిగా వినిపిస్తుందిప్పుడు. ఫైగా మొన్న గుంటూరు కారంలో శ్రీలీలతో పాటు నటించారు ఈ బ్యూటీ. ఇంపార్టెన్స్ లేని కారెక్టర్ ఇచ్చినా బానే రిజిష్టర్ అయ్యారు ఈ భామ. చేతి నిండా సినిమాలతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోతున్నారు మీనాక్షి.దీవాళికి లక్కీ భాస్కర్‌తో వస్తున్నారు. లక్కీ భాస్కర్‌తో పాటు విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ.. వరుణ్ తేజ్ పాన్ ఇండియన్ సినిమా మట్కా.. వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు మీనాక్షి చౌదరి GOAT సినిమాతో తమిళంలోనూ ఈమెకు క్రేజ్ పెరిగింది. ఒక్కో సినిమాకు కోటిన్నర వరకు పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తుంది. ఇవన్నీ హిట్టైతే అమ్మడి రేంజ్ మరింత పెరగడం ఖాయం.




# హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్దార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.

# రవితేజ, శ్రీలీల సినిమాకు మాస్ జాతర టైటిల్, ఫస్ట్ లుక్ అదిరింది


ధమాకా తర్వాత మళ్లీ ఆ రేంజ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నాడు టాలీవుడ్ యాక్టర్ రవితేజ . ఈ టాలెంటెడ్ యాక్టర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఆర్‌టీ 75 భాను బోగవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. దీపావళి సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మూవీ లవర్స్ రవితేజను మాస్ మహారాజా అని పిలుస్తుంటారని తెలిసిందే.ఈ చిత్రానికి రవితేజ మ్యానరిజాన్ని ప్రతిబింబించేలా మాస్ జాతర టైటిల్‌ను ఫైనల్ చేశారు. రవితేజ ఓ వైపు పిస్తోల్, మరోవైపు చేతిలో గంట పట్టుకొని ఉండగా.. బ్యాక్ డ్రాప్‌లో జాయింట్ వీల్ కనిపిస్తోంది. అవుట్ అండ్ అవుట్ మాస్ జాతర.. సూపర్ హైప్ క్రియేట్ చేసే వినోదంతో స్క్రీన్లు బద్దలు కాబోతున్నాయి. మాస్ జాతర 2025 మే 9న విడుదల కాబోతుందని తెలియజేశారు. ఈ సినిమాతో సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నుడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఆర్‌టీ75పై అంచనాలు పెంచేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.






# నాగచైతన్య - శోభిత పెళ్లి డేట్ ఫిక్స్..?

టాలీవుడ్ స్టార్ నటుడు అక్కినేని నాగచైతన్య త్వరలో రెండో వివాహం చేసుకోబోతున్న విషయం తెలిసిందే. సమంతతో విడాకుల అనంతరం నటి శోభితా ధూళిపాళ్ల తో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇటీవలే వీరిద్దరి నిశ్చితార్థం కూడా పూర్తయింది. ఆగస్టు 8న హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో ఈ జంట సింపుల్‌గా ఎంగేజ్?మెంట్ చేసుకున్నారు. దీంతో అంతా వీరి పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు తెలిసింది. డిసెంబర్‌లో వీరు వివాహబంధంతో ఒక్కటి కాబోతున్నట్లు తాజా సమాచారం. డిసెంబర్ 4వ తేదీన వీరు గ్రాండ్‌గా వివాహం చేసుకోబోతున్నట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. డిసెంబర్ 2వ తేదీన సంగీత్, మూడో తేదీన మెహందీ, నాలుగో తేదీన పెళ్లి జరగనున్నట్లు తెలిసింది. డిసెంబర్ 10న గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా ఏర్పాటు చేసినట్లు టాక్. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన అక్కినేని నాగేశ్వరరావు నేషనల్ అవార్డ్స్ 2024 వేడుకలో ఈ విషయం బయటకు వచ్చినట్లు సమాచారం. పెళ్లి తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పెళ్లికి అతి తక్కువ మందిని మాత్రమే పిలబోతున్నట్లు సమాచారం. అయితే, వీరు డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకుంటారా..? లేక హైదరాబాద్‌లోనే చేసుకుంటారా..? అన్నదానిపై నెటిజన్లు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఫిలిం నగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్న కథనాల ప్రకారం రాజస్థాన్‌లో నాగచైతన్య–శోభిత ధూళిపాళ డెస్టినేషన్ వెడ్డింగ్‌కు ప్లాన్ చేశారట. ఇక దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది. ఇక పెళ్లి తంతులో భాగంగా ఇటీవలే శోభిత నివాసంలో పసుపు దంచే కార్యక్రమాన్ని కూడా సంప్రదాబద్ధంగా పూర్తి చేశారు. తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.



# హైప్ పెంచేస్తున్న కాంతార హీరో రిషబ్ శెట్టి జై హనుమాన్ లుక్

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించాడు టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ తేజ సజ్జా హీరోగా నటించిన ఈ చిత్రానికి సీక్వెల్ జై హనుమాన్ వస్తున్న సంగతి తెలిసిందే. జై హనుమాన్ ప్రీ లుక్ ఒకటి విడుదల చేసి పాత్రలో ఎవరు కనిపించబోతున్నారన్నది సస్పెన్స్ పెట్టి క్యూరియాసిటీ పెంచేశారు ప్రశాంత్ వర్మ.దీపావళి సందర్భంగా జై హనుమాన్ ఫస్ట్ లుక్ విడుదల చేశాడు. హనుమాన్ పాత్రధారిగా కాంతార హీరో రిషబ్ శెట్టి కనిపించబోతున్నాడు. రిషబ్ శెట్టి హనుమంతుడిగా రాముడి ప్రతిమను పట్టుకొన్న లుక్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. మాటను నిలబెట్టుకోవడం ధర్మానికి మూలం. త్రేతాయుగం నుండి ఒక ప్రతిజ్ఞ.. కలియుగంలో నెరవేరుతుంది.. అంటూ హనుమంతుడి విధేయత, ధైర్యం, భక్తి, ఇతిహాసాన్ని మన ముందుకు తీసుకురాబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు. హనుమాన్ క్లైమాక్స్‌లో చివరి ఐదు నిమిషాలలో వచ్చే హైప్ ఏదైతే ఉందో అదే ఊపు జై హనుమాన్‌లో రెండు గంటలు ఉంటుందని వెల్లడించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు ప్రశాంత్ వర్మ. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్, రవిశంకర్ నిర్మిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**